తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
22 ఏప్రిల్ 2024
పేజీలు : 08

# కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమం



- గడ్డం వంశీకృష్ణను అధిక మెజారిటీతో గెలిపించాలి
- కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో దుద్దిళ్ల శ్రీనుబాబు
- ఈనెల 23వ తేదీన కాటారం డివిజన్ లో మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పర్యటన

**కాటారం, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు సంక్షేమ అందుతుందని దుదిల్ల శీను బాబు అన్నారు. ఆదివారం తన స్వగృహంలో ఏర్పాటుచేసిన కాటారం డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు మంథని నియోజకవర్గం నుండి లక్ష మెజార్టీ వచ్చే విధముగా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు . రాహుల్ గాంధీ ప్రధానిగా అయ్యేందుకు మన బాధ్యతగా గడ్డం వంశీ కృష్ణను గెలిపించాలని కార్యకర్తలకు సూచిం చారు. శ్రీధర్ బాబు గెలుపుకు ఏ విధంగా పని చేసినారొ అదేవిధంగాకృషి వంశీకృష్ణ గెలుపుకు కూడా అదే విధముగా కష్టపడాలని అన్నారు, శ్రీధర్ బాబు నాయకత్వంలో, రాహుల్ గాంధీ నీ ప్రధానిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో 6 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని , మిగితా నియోజకవర్గాల కంటే ఎక్కువ మంథని ప్రాంతం నుండి అత్యధిక మెజార్టీ రావడానికి ప్రతి యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ విద్యార్థిలు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జిగా కొన సాగుతున్నారని కార్యకర్తలకు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ పథకాలను ప్రజలకు వివ రించాలని కోరారు. గడ్డం వంశీకృష్ణ గెలుపుకు నాంది కావాలని యువతకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోటరాజ బాబు, మిగతా 2లో..



# పారువేట సేవలో సీతారామచంద్రస్వామి

**: వరంగల్ ఈస్ట్ , ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రంగసాయిపేట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారిని అశ్వవాహన పల్లకిపై పారువేట సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు పురవీధులలో స్వామివారికి మంగళహారతులు పట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు ఆలయ ఫౌండ్రీ ట్రస్టీ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నర్సింహా శాస్త్రి రామకృష్ణ శాస్త్రి కేదల పద్మ జనార్ధన్ వద్దిరాజు రంగారావు శ్యాంసుందర్రావు లక్ష్మీకాంతరావు తోపాటు కొడిపాక మార్కండేయ ఉత్సవ నిర్వాహక కమిటీ బాధ్యులు బోలుగోడు అనిల్ విలాసాగరం శ్రీనివాస్ పాలకుర్తి రవళి సుమన్ శిరీష్ శంకేసి అనిల్ సరిత సుదర్శన్ సోమ అనిల్ మనోహర్ కోడిపాక రమాదేవి ప్రశాంత్ సుజాత వేణు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- 108 కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభం

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు జిల్లాలో 207 కొనుగోలు కేంద్రాలు ఉండగా, 188 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభం అయ్యాయని, అందులో 40 కేంద్రాల నుండి ధాన్యం సేకరించటం జరిగిందని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ధాన్యాన్ని విక్రయించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 505 రైతుల నుండి 3131.580 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం అన్నిచోట్ల అకాల వర్షాలు పడుతున్నాయి. అన్ని కేంద్రాలలో సరిపడు టార్పాలిన్ కవర్ లు అందుబాటులో ఉన్నాయని, అకాల వర్షాల దృష్ట్యా ఇంకా అవసరమగు చోట్ల సరిపడు టార్పాలిన్ కవర్ లు సమకూర్చాలని మార్కెటింగ్ శాఖను ఆదేశించండమైనదన్నారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి జాప్యం లేకుండా కొనుగోళ్ళు జరిపి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని, ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, 100 శాతం ట్యాబ్



ఎంట్రీ పూర్తి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లా సహకార అధికారి, మెప్మా డిఏఓలు క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోలు పర్యవేక్షించుటకు మండల ప్రత్యేక అధికారులను తహసిల్దారులను నియమిస్తూ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రలలో కొనుగోళ్ళను పర్యవేక్షించాలని ఆదేశించండమైనదన్నారు రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ఎటువంటి జాప్యం లేకుండా వేగంగా జరగాలని, తడిసిన ధాన్యమును వెంటనే మిల్లులకు తరలించాలని పౌరసరఫరాల శాఖా అధికారులను ఆదేశించండమైనదని, రైస్ మిల్లర్లు ధాన్యంలో ఎటువంటి కోతలు పెట్టరాదని ఆదేశించండమైనదని కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శనివారం కురిసిన వర్షాలలో జిల్లాలో ఎక్కడ దాన్యం ఎక్కువగా తడవలేదని, అయినను అదనపు కలెక్టర్ (రెవిన్యూ), అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వటం జరిగిందని అన్నారు. రైతులు అధైర్య పడొద్దని, కొనుగోలు కేంద్రాలలో ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, రైతులు దళారుల వద్ద మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని కలెక్టర్ కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏదైనా సమస్యలుంటే రైతులు కంట్రోల్ రూమ్ నెంబర్ 799 50 50 785 కు సంప్రదించవలసిందిగా తెలిపారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 21(జనం సాక్షి) :** ఏప్రిల్ 22 వ తేదీ (సోమవారం) కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య నేడోక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా 15 వరంగల్ ఎస్సి పార్లమెంట్ స్థానానికి నామినేషన్ ల స్వీకరణ జిల్లా కలెక్టరేట్ లో కొనసాగుతున్న దృష్ట్యా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ ఒక ప్రకటన లో కోరారు.

# ములుగు జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభం



ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 21(జనంసాక్షి) : జిల్లాలోని జాకారం సమీపంలో ములుగు జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనం జిల్లా అధ్యక్షులు వేములపల్లి రాజు, కమిటీ సభ్యులు, లారీ ఓనర్స్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని, ములుగు పట్టణంలో లారీ ఓనర్స్ కు లారీలను పార్కింగ్ చేసుకునేందుకు స్థలం లేక చాలా ఇబ్బందులను ఎదురుకునేవారిమని, అలాంటి సమస్యలను ఎదుర్కోకుండా సొంత స్థలం ఏర్పాటు చేసుకుని భవన నిర్మాణం, వాహనాల పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. భవన నిర్మాణానికి సహకరించిన జిల్లా లారీ ఓనర్స్ అందరికీ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందేందుకు ఓనర్స్ అందరూ సహకరించాలని రాజు కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కోనేరు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు షేక్ ఖాజా పాషా, జనరల్ సెక్రెటరీ సంకర రంగ రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ మంచోజు బ్రహ్మచారి, సయ్యద్ కుతుబుద్దీన్, బద్దం దామోదర్ రెడ్డి, హరికృష్ణప్ప కరుణాకర్, సహాయ కమిటీ కోడె రాంబాబు, తుమ్మ సంజీవరెడ్డి, ఎడవల్లి వెంకటరెడ్డి, ఎర్రం సమ్మయ్య, లారీ ఓనర్స్ పాల్గొన్నారు.

## మళ్లీ వచ్చేది మోడీనే

● బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు, దొర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ బేజాడి బీరప్ప



బచ్చన్నపేట ఏప్రిల్ 21( జనం సాక్షి) : దేశ ప్రజలు మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని. ప్రజా సంక్షేమమే బిజెపి ఎజెండా అని బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు, దొర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ బేజాడి బీరప్ప అన్నారు. ఆదివారం బిజెపి బచ్చన్నపేట మండలాధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలంటే బచ్చన్నపేట మండలంలోని పేట మండలంలోని ప్రతి బూత్ లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తు మీద ప్రతి ఒక్కరు ఓటు వేయాలని గల్లీలో ఓటేస్తే ఢిల్లీలో మోడీ వస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు మహిపాల్ మండల సీనియర్ పెండెం నాగేష్, సీతారాములు, మండల నాయకులు గ్రామ కార్యకర్తలు బూత్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఖానాపురం ఏప్రిల్ 21 (జనంసాక్షి) : మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ లావుడియా యాకూబ్ అనారోగ్య సమస్యతో శనివారం మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులకుశ్రీ గుండేడు ముసలమ్మ ఆటో యూనియన్ సభ్యులు మృతుడి సంతాపం వ్యక్తంచేశారు. ఆటో యూనియన్ సభ్యులు మృతుడి కుటుంబానికి పదివేల రూపాయలుఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎర్రబెల్లి వెంకటేశ్వర్లు, అజ్మీర శ్రీను, నీరటి సుధాకర్,కప్పల శ్రీనివాస్, యాకయ్య, బొల్ల రాంబాబు, సుధాకర్ ఎల్లయ్య, ముదురు రవి,హేమాద్రి ముకుందం తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ వద్ద పోలీసులు విస్తృత తనిఖీలు



మహదేవపూర్ ఏప్రిల్ 21 (జనం సాక్షి) : మహదేవపూర్ ఎస్ఐ టు చక్రపాణి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మేడిగడ్డ రహదారి వద్ద వచ్చి పోయే వాహనాలను విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాల ధృవపత్రాలు డ్రైవింగ్ లైసెన్సులను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన ధ్రువపత్రాలులేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. తనిఖీ లో ఎస్ ఐ టూ చక్రపాణి.సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## మహావీర్ జైన్ చూపిన శాంతి మార్గంలో నడవాలి

● దొర్నకల్‌లో ఘనంగా మహావీర్ జైన్ జయంతి వేడుకలు



దొర్నకల్, ఏప్రిల్ 21 (జనం సాక్షి) : మహబూబాబాద్ జిల్లా దొర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలో జైన్ మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో జైనమతస్తుల ఆరాధ్య దైవమైన మహావీర్ జైన్ భగవాన్ జయంతి వేడుకలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై మహావీర్ జైన్ భగవాన్ విగ్రహాన్ని పెట్టి జైన్ మందిరం నుండి మెయిన్ బజార్ గాంధీ సెంటర్, బ్యాంక్ స్ట్రీట్, సెకండ్ మెయిన్ రోడ్ మీదగా భారీ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో మార్వాడి మహిళలు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జీవో ఔర్ జీనేదో విశ్వమే శాంతిహో జై బోలో మహావీర్ భగవాన్ కి జై అనే నినాదాలు పట్టణ పురవీధుల్లో మారుమోగి పోయాయి. అనంతరం ర్యాలీ జైన్ మందిరానికి చేరుకొని మందిరంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా జైన్ మార్వాడి పెద్దలు మాట్లాడుతూ మహావీర్ జైన్ చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలా పదం కుమార్ జైన్, కాలా రమేష్ కుమార్ జైన్, కాలా మహేందర్ కుమార్ జైన్, కాలా కిషోర్ కుమార్ జైన్, సునీల్ పాట్ని, కాలా సుమీర్ చంద్ జైన్, కాలా సుశీల్ కుమార్ జైన్, కాలా యశోద కుమార్ జైన్,సంజయ్ కుమార్ పాట్ని, సుధీర్ కుమార్ పాట్ని, కాలా ఆశిష్ కుమార్ జైన్, ఆనంద్ కుమార్ జైన్ తోపాటు జైన్ మార్వాడి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రంగసాయిపేటలో శ్రీరాముని శోభాయాత్ర



వరంగల్ ఈస్ట్ , ఏప్రిల్ 21 (జనం సాక్షి) : వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రంగసాయిపేట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి శ్రీరాముని శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు భక్తులు పురవీధులలో స్వామివారికి మంగళహారతులు పట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు ఆలయ ఫౌండ్రీ ట్రస్టీ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నర్సింహ శాస్త్రి రామకృష్ణ శాస్త్రి కేదల పద్మ జనార్ధన్ వద్దిరాజు రంగారావు శ్యాంసుందర్రావు లక్ష్మీకాంతరావు వల్పదాసు కృష్ణ తోపాటు కొడిపాక మార్కండేయ ఉత్సవ నిర్వాహక కమిటీ బాధ్యులు బోలుగోడు అనిల్ విలాసాగరం శ్రీనివాస్ పాలకుర్తి రవళి సుమన్ శిరీష్ శంకేసి అనిల్ సరిత సుదర్శన్ సోమ అనిల్ మనోహర్ కొడిపాక రమాదేవి ప్రశాంత్ సుజాత వేణు భవాని తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్



దొర్నకల్/కురవి, ఏప్రిల్ 21(జనం సాక్షి) : మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని ఆదివారం వీరభద్ర ఫంక్షన్ హాల్ లో తిర్లపురం గ్రామానికి చెందిన కొత్త శ్రీనివాస్ భార్గమ్మ దంపతుల కుమార్తె చందన వెడ్స్ వంశి నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్.ఈ వివాహ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు నరహరి గౌడ్, బాదే నాగన్న, కలేపు శ్రీను, మాజీ సర్పంచ్ లు బోడ శ్రీను, బుజ్జి బద్రు, కిషన్ కౌసల్య,నాగరాజు మండల నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమం

కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి. ఎంపీపీ లు పంతకాని సమ్మయ్య, మల్హర్ రావు, రాణి బాయ్, విలాస్ రావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షు లు చీమల సందీప్, మాజీ జెడ్పి టిసి సుగుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్నారెడ్డి, సుజాత, ఎంపీ టీసీ విజయ రెడ్డి, తిరుపతి రెడ్డి, వసంత రెడ్డి, రమేష్ రెడ్డి, జాడి రాజయ్య పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ హాయంలోనే దేశం పురోగతి

## దేగాం గ్రామంలో ఇంటింటా ప్రచారం చేసిన బిజెపి



**భైంసా ఏప్రిల్ 21 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, ప్రధాని మోదీ హయం లోనే దేశం అన్ని రంగాల్లో అభి వృద్ధి సాధించిందని బిజెపి నాయ కులు అన్నారు. భైంసా మండలం లోని దేగాం గ్రామంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించిన సంద ర్భంగా వారు మాట్లాడారు. బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గొడెం నగేష్ కు ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ నాయకత్వంలో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని, అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దేగాం గ్రామానికి చెందిన బిజెపి నాయకులకు అన్నివేళలా అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ దేగాం గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అబ్దుల్ రజాక్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్, బైంసా మండల ప్రముఖ నాయకులు పండిత్ రావు పటేల్, మండల మోర్చా మహిళా అధ్యక్షురాలు సిరం సుష్మా రెడ్డి , స్థానిక నాయకులు కిష్టన్న, చంద్ర కాంత్ పటేల్, మాజీ ఉపసర్పంచ్ ఎల్లప్ప, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నందకుమార్ తో పాటు మహిళా కార్యకర్తలు, మొత్తంలో పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి

## భారీగా తరలిన బచ్చన్నపేట కాంగ్రెస్ శ్రేణులు



**బచ్చన్నపేట ఏప్రిల్ 21 ( జనం సాక్షి)** భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి బచ్చన్నపేట మండలం నుండి తరలిన వాహ నాలకు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతా ప్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న పథకాలన్నీ ప్రతి నాయ కుడు. ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలని చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి. నల్లగోని బాల కిషన్ గౌడ్. అల్వాల ఎల్లయ్య. మైపాల్ రెడ్డి. బందారం క్రాంతి కుమార్. చెరుకు శ్రీనివాస్. మేకల రాజు. చల్లా సురేందర్ రెడ్డి. కంటెం కరుణాకర్ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు

# నేడు పెద్దపల్లికి మంద కృష్ణ మాదిగ రాక

## పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి నరేష్



**మల్హర్, ఏప్రిల్ 21(జనంసాక్షి)** మూడు ఎస్సి రిజర్వేషన్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానలలో ఒక్క స్థానం మాదిగ లకు కేటాయించకపోవడం అన్యాయం, మాదిగ జాతిని మోసం చెయ్యడమే అని ఎమ్మార్పిస్ మల్హర్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ అన్నారు. సోమవారం రోజున మాదిగ జాతిని సన్నద్ధం చేయడానికి ఎమ్మార్పిస్ వ్యవస్థాపకుడు, అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పెద్దపల్లి లోని ఆర్కే గార్డెన్ కి విచ్చేయుచున్న సందర్భంగా ఎమ్మార్పిస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు,హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో పూసవర్ల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోదుకుంట్ల సమ్మయ్య, దామర ముత్తయ్య, ఇందారపు అరుణ్, మంథని నరేష్, గుర్రం అరవింద్, ఇందారపు హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ ఆధ్వర్యంలో ముల్కనూర్ లో రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని

## రక్షించుకుందాం కార్యక్రమాన్ని నిర్వహించారు



**భీమదేవరపల్లిబీఏప్రిల్21(జనం సాక్షి)** ఇవాళ బిజెపి ప్రభుత్వం మతాన్ని దేవుని ఫోటో లు అడ్డుపెట్టుకొని ఇంటింటికి ప్రచారం చేస్తూ ఓట్లు అ దగడాన్ని కి వస్తున్న బిజెపి ప్రభుత్వం నయా నియంతృత్వ, రాచరిక పాలనను వ్యతిరేకిద్దాం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చేయ కుండా కనీసం మద్దతు ధరకు చట్టబద్ధం కల్పించకుండా నల్ల వ్యవసాయ చట్టాలు తెచ్చి 7 50 రైతులు కల్పించిన బిజెపి ప్రభుత్వం సం వత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యు వకులను మోసం చేసిన బిజెపి ప్రభు త్వం మరోసారి వస్తే భారత రాజ్యాంగం మారుస్తారు రాజ్యాంగం బదులు నియ ంతృత్వం వస్తుందని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్తామని మండల జేఏసీ చైర్మన్ ద్యాగల సారయ్య పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద మండల జేఏసీ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం నినాదంతో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవాళ భారతదేశంలో ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగం ప్రమాదంలోకి వచ్చింది దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు గతంలో పరిపాలించిన పాలకుల అందర్నీ ప్రజాస్వామ్య వాదులు ప్రజా సంఘాల వాదులు ప్రతిపక్ష ప్రజా నాయకులు అందరూ కూడా ఇవాళ భారత రాజ్యాంగాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండు చేసినటువంటి పరిస్థితి అందరికీ తెలుసు ఇవాళ భారత రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా భారతదేశం ప్రపంచ దేశాల కంటే భారతదేశం ఘనంగా అభివృద్ధి చెందుతుందని ఆ గొప్పతనం భారత రాజ్యాంగంలో ఉన్నదని కానీ పాలకులు రాజ్యాంగాన్ని పట్టించు కొనటం లేదు ఆ రాజ్యాంగాన్ని అమలు చేయాలని గతంలో డిమాండ్ చేశాం. గతంలో డిమాండ్ చేసినటువంటి సందర్భం మీ అందరికీ తెలుసు కానీ ఈ దేశంలో గత పది సంవత్సరాల నుంచి బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్య సంఘాలను ప్రజాస్వామ్య వాదులను రాజ్యాంగం విలువలను రాజ్యాంగ బద్ధంగా ఉన్నటువంటి వివిధ సంస్థలను ఉదాహరణకు ఈడి కావచ్చు సిబిఐ కావచ్చు ఎన్నై కావచ్చు ఆర్బి కావచ్చు ఎలక్షన్ కమిషన్ కావచ్చు ఇవన్నీ కూడా రాజ్యాంగ సంస్థలు స్వేచ్ఛగా అమలు చేస్తే ప్రపంచంలో దేశం ఘనమైన దేశంగా వర్ధిల్లుతుందని తెలిపారు. కానీ బిజెపి ప్రభుత్వం ఏం చేస్తుందంటే ఈ సంస్థల అన్నిటిని వాళ్ల యొక్క పనులకు ఆటంకం కలిగిస్తూ వాళ్ల విధులను సక్రమంగా విధించకుండా వాళ్లకు మాకు మా పార్టీకి ప్రభుత్వానికి అనుకూలంగానే పనిచేయాలని కుట్రతో ఇవాళ ప్రభుత్వ రంగాల సంస్థలను ఇబ్బంది పెడుతూ వాళ్లను ఆటంకం పరుస్తూ ఎవరైతే వాళ్ళ మాట వింటలేరు వాళ్లను ఇబ్బంది పెడుతూ ట్రాన్స్ఫర్లు చేస్తూ ఎవరైతే వారి మాట ఎవరైతే వింటారో వాళ్లకు ప్రమోషన్ ఇస్తున్నారు ఇవాళ మనం చూస్తూనే ఉన్నాం. ఇవాళ చివరికి వాళ్ళ ప్రధాన ఆటంకం ఏదంటే వాళ్ల పాలనకు ఏక సామ్య పాలనకు మత మాదానికి స్వామ్య పాలనకు అనుకూలంగా నిర్వహించుకునే పాలనకు మరి భారత రాజ్యాంగం అడ్డంగా ఉన్నది కాబట్టి భారత రాజ్యాంగం ఇబ్బంది పెడుతున్నది కాబట్టి భారత రాజ్యాంగాన్ని మారుస్తామని కుట్రను గతంలో చేశారు కాబట్టి ఇవాళ బహిరంగ ప్రకటిస్తున్నారు. దేశంలో ఉన్నటువంటి ప్రజాస్వామ్యవాదులు ప్రతిపక్ష వ్యాధులు ప్రజా సంఘ నాయకులు మేధావులు వీరంతా కూడా అందరూ ఖండిస్తున్నారు. కాబట్టి మేధావులు ప్రజా సంఘ నాయకులు వీరందరూ ఏకమై ఈసారి బిజెపికి ఓటుతో ప్రతి ఒక్కరూ బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల చైర్మన్ ద్యాగల సారయ్య, హుస్నాబాద్ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్,కవ్వం లక్ష్మిరెడ్డి, ప్రొఫెసర్ వీరన్న నాయక్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,డాక్టర్ ఎదురు పురం తిరుపతి, బీఎస్పీ సిద్దిపేట్ జిల్లా కన్వీనర్ పులి నిరజ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కొలుగురి రాజు,ఆధారి రవి, గజ్జల రమేష్ బొల్లంపల్లి రాజు, కొమ్ముల రవి, కందే సుధాకర్, మాదుగుల మోహన్, అంబాల రాజు, కుమార్ మాదుగుల గోపి, తాడూరు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయితో పట్టుబడిన నలుగురు యువకుల అరెస్ట్




**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 21 (జనం సాక్షి)** గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు హను మ కొండ ఏసీపీ దేవేందర్ వివరాలు తెలుపుతూ పద్మాక్షి కాలనీ, స్మశాన పరిసర ప్రాంతంలో కొద్ది మంది యువకులు ప్రభుత్వ నిషేధిత గంజాయిని సేవిస్తున్నట్లుగా హను మకొండ పోలీసులకు సమాచారం రావడంతో ఎస్. ఐ శ్రీనివాస్ తన సిబ్బందితో వెళ్ళి గంజాయి సేవి స్తున్న యువకులను అదుపులోని తీసుకోని పరిసరాలను తనిఖీ చేయ ంగా పోలీసులకు రెండు కిలోల గంజాయి లభ్యమైంది. పట్టుబడిన యువకులను పోలీసులు విచారణ చేయగా1) జంగం వంశీకృష్ణ వయస్సు:23, పెంచికలపేట, మండలం: ఆత్మకూర్, జిల్లా: వరంగల్, ప్రస్తుతం నివాసం వరంగల్ శివనగర్.2) ఆరూరి వంశీ ,వయస్సు. 22, వంగాలపల్లి గ్రామం, ఛిల్పూర్ మండలం, జనగామ జిల్లా.3) ఐత శివ, వయస్సు 20, ఆనందనగర్ కాలనీ, పద్మాక్షి కాలనీ, హన్మకొండ.4) బుగ్గ నవీన్ రాజేందర్, వయస్సు23, రమేష్ నగర్, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లాకు చెందిన వారిగా గుర్తించడం జరిగిన. పట్టుబడిన యువకులపై నమోదు చేసి కోర్టు ముందు హాజర పరచ్చడం జరిగిందని ఏసీపీ తెలియజేశారు.గంజాయిని పట్టుకో వడంలో ప్రతిభ కనబరిచిన హనుమకొండ ఇన్స్ స్పెక్టర్ సతీష్, ఎస్. ఐలు శ్రీనివాస్, పరుశురాములు, హెడ్ కానిస్టేబుళ్ళు రవీందర్ రెడ్డి, అశోక్, కానిస్టేబుల్ కిరణ్ ఏసీపీ అభినందించారు-డి.జే నిర్వాహ కుడిపై కేసు నమోదునిన్నటి రోజు రాత్రి 12.30 గంటల సమ యంలో పోచమ్మ కుంట లోని ఫైన్ పంక్షన్ హాల్ వద్ద పెళ్లి ఊరేగి ంపులో డీజే వాహనాన్ని నడుపుతున్న తాడికొండ సాయి నందనం, వరంగల్ అనే వ్యక్తి రోడ్డుమీద సౌండ్ అధికంగా పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని దయల్ 100 కాల్స్ రాగా వాహనాన్ని స్వాధీనం చేసుకొని సాయిపై కేసు నమోదు చేయనైనది ఈవిషయంలో హన్మకొండ ఇన్స్పెక్టర్ డీజే నడుపుతున్న యాజమ నులకు నడుపుటకు పోలీస్ వారి అనుమతి తప్పనిసరి, రాత్రి 10 గంటల తరువాత నడిపినచో సీజ్ చేసి కేసులు నమోదు చేయబడుతుందని చెప్పినారు.